## 14. మస్జిద్ నుండి బయటకు పోవునపుడు పఠించు దుఆ

٢١- «بِسْمِ اللهِ وَالصَّلاَةُ وَالسَّلاَمُ عَلى رَسُولِ اللهِ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِكَ، اللَّهُمَّ اعْصِمْنِي مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ».

**21. బిస్మిల్లాహి వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక మిన్ ఫజ్లిక, అల్లాహుమ్మ ఆసిమ్నీ మినష్షైతా నిర్రజీమ్.**[5]

అల్లాహ్ పేరుతో బయటకు వెళ్ళుచున్నాను. అల్లాహ్ సందేశహరునిపై

5. పైన ఇవ్వబడిన సంఖ్య (20) ని చూడుము, ఇంకా అధికంగా (అల్లాహుమ్మ అసిమ్ని మినష్షైతానిర్రజీం) ఇబ్నుమాజహ్. సహీహ్ ఇబ్నుమాజహ్ 1/129.

శాంతి మరియు శుభాలు కురియుగాక, ఓ అల్లాహ్ నేను నీ అనుగ్రహాన్ని కోరుచున్నాను. ఓ అల్లాహ్! శపించబడిన షైతాన్ బారినుండి నన్ను రక్షించు (ఇబ్ను మాజ 1-129).